ప్రచండమైన గాలి. ఆకాశానికి చిల్లులు పడ్డట్టు వాన. ఔంబులు పేలుతున్నట్టు ఉరుములూ, మెరుపులూ. ప్రకృతి పూనకం పూనినట్లుగా ఉంది.

మద్రాసు—హౌరా మెయిలు త్రిశంకు స్వర్గంలా రెండు స్టేషన్ల మధ్య ఆగి పోయి రెండు గంట లయింది.

బయటి ప్రపంచంతో సంబంధం తెగినట్టు శంకర్ పుస్తకంలో మునిగి పోయాడు. జనరల్ పాటన్ ఆత్మకథలో 'రాక్‌సూప్' సిద్ధాంతం బాగా నచ్చింది. పరిస్థితులు విషమించినప్పుడు గులకరాళ్ళు దొరికినా వాటితో సూప్ చేసుకుని యుద్ధంలో ముందుకు చొచ్చుకు పోవా లని పాటన్ సిద్ధాంతం. ఈ సిద్ధాంతం ప్రత్యేకంగా తనకు ఆచరణయోగ్యంగా కనిపించింది.

"బాబూ! నీ లాంటి కుర్రవాళ్ళు కూడా ఏమీ పట్టనట్టు ఇలా కూర్చుండి పోవడం బాగుండలేదు. ఒక్కడుగు బయటికి వెళ్ళి భోగట్టా తెలుసుకు రాకూడదూ?" అంది బామ్మగారు శంకర్‌ని ఉద్దేశించి.

"బామ్మగారూ! నా మీద అంత కష్టం ఎందుకండీ?"

"అదేమి టబ్బాయనా?"

"కాకపోతే ఈ గాలీ వానలో నన్ను బయటికి వెళ్ళి రమ్మనడం మీకు న్యాయంగా ఉందా?"

"హయ్యో, బాబూ! వయసులో ఉన్న వాడివి. రాయిని తన్నితే పదహారు ముక్క లవ్వాలి. ఇంత మాత్రానికే జడిసిపోతారా? మా రోజుల్లో. . ."

"అయితే, మీ ఇష్టం. వానలో తడిసి ఏ న్యూమోనియానో వస్తే మా అమ్మకు సమాధానం చెప్పుకోవలసినబాధ్యత మీది, సరేనా?" అంటూ కంపార్ట్‌మెంటు బయటికి నడిచాడు.

త్రీ టయర్ కంపార్ట్‌మెంటులో ఒక భాగం. ఆరు బెర్తుల్లోనూ ఒకటి ఖాళీ. రెండవ బెర్తు శంకర్‌ది. శంకర్ వయసు ఇరవైమూడు. ఎమ్. ఎ. చదివాడు. ప్రస్తుతానికి నిరుద్యోగి. ఎప్పుడూ నవ్వుతూ కులాసాగా ఉంటూ తనచుట్టూ ఉన్న వాళ్ళని నవ్వించడం అతని హాబీ. మూడవ బెర్తు శారద. వయసు ఇరవై. బి. ఎ. చదివింది. పుట్టెడు దుఃఖంతో ప్రయాణం చేస్తూందని ఆమె వాలకమే చెబుతూంది. నాలుగవ బెర్తు ఒక బామ్మ గారు. వీలయినప్పుడల్లా అందరితోనూ కష్టసుఖాలు మాట్లాడేస్తూంది. అయిదూ, ఆరూ బెర్తులు ఒక వడి వయసు దంపతులవి. వాళ్ళకు తమ కుటుంబ వ్యవహారాలు తప్ప బయటి ప్రపంచంతో సంబంధం ఉన్నట్టు లేదు. కంపార్ట్‌మెంటులో మిగతా పాసెంజర్లు, రకరకాల భాషలవాళ్ళు, వేషాల వాళ్ళు, ఆడా, మగా, పిల్లా పీచూ, కీసరా, బాసరా . . . ఈ వాతావరణం యువకుడూ, ఉత్సాహవంతుడూ అయిన శంకర్‌కు పరమ బోర్‌గా ఉంది.

శంకర్ డోర్ తెరిచి లోపికి ప్రవేశించ డంతో పెళ్ళున వానజల్లు కొట్టింది.

"ఏం నాయనా, ఏమిటి మనగతి?" బామ్మగారు ఆత్రంగా అడిగింది.

"బామ్మగారూ! ఏడుకొండల వాడికి మనందరి మీదా దయ తప్పిందట. అందుకే బయటి ప్రపంచంతో మన సంబంధం తెంచి వేసి చుట్టూ జలమయం చేశాడు. . ."

"అంటే?"

"రైలుపట్టాల మీద అడుగు లోతు నీరు ప్రవహిస్తూంది. వంశధారా నదీ, చెరువులూ, వాగులూ అన్నీ కూడబలుక్కుని పొంగిపోయాయి. వరద తగ్గాక, రైలుపట్టాలూ వంతెనల్లా సరిగా ఉంటే గింటే, మనం ముందుకో వెనక్కో వెళ్ళగలం. అందాకా మన మకాం ఇక్కడే" అంటూ సూట్‌కేస్ తెరిచి టవె లందుకున్నాడు.

బామ్మగారు శోకాలు ప్రారంభించింది.

"హయ్యో, నా తల్లీ! ఇన్నాళ్ళకు నిన్ను చూడాలని కలకత్తా బయలు దేరానుగందే! ఇప్పుడే రావాలీ ఉపద్రవం? (మరెప్పుడో వచ్చినా ఫరవాలేదనే దురుద్దేశంతో అలా అనలేదు బామ్మ గారు) అని ముక్కు చీదుతూంది.

"బామ్మగారూ. ప్లీజ్! అసలే మనం బ్రహ్మాండమైన వరదలో ఉన్నాం. ఇహ మీ దుఃఖప్రవాహంకూడా కలిస్తే. . ."

శారద నవ్వింది. ఆమెను నవ్వించ గలిగినందుకు శంకర్ సంతోషించాడు.

శంకర్ టవెలుతో జుత్తు తుడుచు కున్నాడు. తడిసిన బట్టల్ని మార్చాలనే ప్రయత్నాన్ని శారదని చూసి విరమించు కుని బాత్‌రూమ్ వైపు నడిచాడు. బాత్‌రూమ్ నుండి తిరిగి వచ్చేసరికి ప్రాంతీయ వార్తలు వినిపిస్తున్నవి... తుఫాను—కం—వరదల్లో చిక్కుకుపోయిన మెయిలు ఉదంతం వార్తల్లో వచ్చింది. అకస్మాత్తుగా ఆకాశవాణి అందరికీ ఆత్మీయురాలైంది.

లీడర్‌షిప్ లక్షణాలు మెండుగా గల శంకర్ వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకున్నాడు. కంపార్ట్‌మెంటు అంతా తిరిగి అందరికీ కొన్ని సూచన లిచ్చాడు. ఇష్టమున్నా లేకపోయినా ఈ నిర్బంధం కనీసం మూడు నాలుగు రోజులు తప్పదు గనకా, బయటినుండి ఎలాంటి సహాయమూ అందే అవకాశం లేదు గనకా, ప్రతి ఒక్కరూ తమ వద్ద నున్న ఆహారాన్ని పొదుపుగా వాడుకోవాలనీ, వీలయితే తోటి వాళ్ళకుకూడా సాయం చెయ్యాలనీ, కంపార్ట్‌మెంటు పరిశుభ్రంగా ఉంచు కోవాలనీ, అందరూ ధైర్యంగా ఉంటూ, ఏ భగవన్నామస్మరణతోనో, రాజకీయ చర్చతోనో, ఏ పుస్తక పఠనంలోనో గడపాలనీ, పిరికితనం ప్రచారం చెయ్య కూడదనీ, రాత్రిళ్ళు వంతు లేసుకుని కంపార్ట్‌మెంటుని కాపలా కాసుకోవాలనీ వగైరా వగైరా.


ఈ సూచనల్ని సర్వత్రా అందరూ ఆమోదించారు, ఒక్క బామ్మగారు తప్ప. బామ్మగారు మూడ్ మార్చుకోనుగాక మార్చుకోను అని భీష్మించుకుని కూర్చుంది. బాధనే నెమరువేసుకోవడం ఆమెకు జీవితం నేర్పిన పాఠంలా ఉంది. ఆకాశం వంకా, పొంగి పొరలిపోతూ చుట్టూ కమ్ముకుపోతున్న వరదనీటి వంకా క్షణ క్షణం చూస్తూ నిరుత్సా హంతో నిట్టూర్పులు విడుస్తూంది. ఆమెను ఉత్సాహపరిస్తే గాని వాతావరణం మెరుగు పడదనిపించింది శంకర్‌కు.


"బామ్మగారూ! మీ వయ సెంతండీ? నిజం చెప్పాలి సుమా?" అన్నాడు శంకర్ నవ్వుతూ. శారద ముఖంలో కూడా నవ్వు కనిపించింది. బామ్మగారు ఉలకలేదు.

"మీరు చెప్పరు. నాకు తెలుసు. మిమ్మల్ని చూస్తూంటే మీరు నిండు జీవితం అనుభవించిన వారులా కనిపిస్తు న్నారు. కొడుకులూ, కూతుళ్ళూ, మనుమలూ, మనుమరాళ్ళూ, ముని మనుమలూకూడా మీ చేతుల మీదుగా పెరిగి పెద్దవాళ్ళయి ఉంటారు గదా? ఇంకా జీవితం మీద ఇంత వ్యామోహం ఎందుకండీ?"

"అదేమి టబ్బాయనా?! చావడానికి సిద్ధంగా ఉన్న ప్రాణికికూడా బ్రతకాలనే ఉంటుంది."

చొక్కా కొంచెం పొడుగైందని చెప్తే వే బాబు.... తొడుక్కురావక్కర్లేదంటే వినరేం!!..





# కోకిలగా కలకాలం

**- తాతినేని వెంకట నరసింహారావు**

"నిజమే, బామ్మగారూ! కాదన్ను. కాని, చావు తప్పనిసరయినప్పుడు నవ్వుతూ చావడంలో హాయి ఉంది గాని, ప్రతి క్షణమూ చచ్చి ప్రాణం నిలుపుకున్నంత నరకం మరోటుండదు. ఏమంటారు?"

"ఏమిటో, నాయనా? నువ్వు విచిత్రంగా మాట్లాడుతున్నావు."

"బామ్మగారూ! ఒక రహస్యం చెప్పనా? నా స్వంతవిషయమే అనుకోండి!"

"చెప్పు, నాయనా!"

"నా ఆయుష్షు మరో ఆరు నెలలు మాత్రం. అయినా, నేను మీలా విచారించడం లేదే?"

శారద షాక్ తిన్న దానిలా చూసింది. ఎదుటి సీట్లో ఉన్న దంపతులు ఇదేదో జోక్‌లా ఉందనుకున్నారు.

"అయ్యో, బాబూ! అదేమిటి?" అంది బామ్మగారు కంగారుగా.

"అదంతే, బామ్మగారూ! మహారాజులకు—క్షమించండి, ఇప్పుడు వాళ్ళులేరుగా! మంత్రులకు రావలసిన జబ్బు నాకొచ్చింది. నాకు మాత్రం నూరేళ్ళూ, వీలయితే అంతకన్నా ఎక్కువే బతకాలని ఉంది. కాని, ఏం చెయ్యను? బోలెడు డబ్బు కావాలి. నా దగ్గర లేదు. అయినా, గారంటీ లేదని చెబుతున్నారు డాక్టర్లు. ఆదేదో బ్లడ్ కాన్సరుట. వృథాగా డబ్బు తగలేసి ఆ ఉన్న కాస్త ఆశ్రయంకూడా నా తల్లికి లేకుండా చెయ్యడం నా కిష్టం లేదు. అందుకే ఆ ప్రయత్నం విరమించుకుని ఇలా జల్సాగా తిరిగేస్తున్నాను."

బాగా చీకటి పడింది. చీకట్లను చీలుస్తూ అప్పుడప్పుడూ మెరుస్తూంది. తెచ్చుకున్నవాళ్ళు టిఫిన్లు వగైరా పూర్తిచేసి బెర్తులు పరుస్తున్నారు. పాలు లేని పిల్లల్ని సముదాయించలేక కొందరు తల్లులు హైరాన పడిపోతున్నారు. కొందరు కబుర్లలో పడ్డారు. కొందరు తమ దురదృష్టాన్ని తిట్టుకుంటున్నారు. బామ్మగారు ఎదురు బెర్తుమీద నడుం వాల్చింది. మరో రెండు బెర్తుల్లో ఆ దంపతులిద్దరూకూడా సర్దుకుంటున్నారు.

శంకర్ కథ శారదను కలిచివేసింది. విధి ఒక్కొక్కరి జీవితాల్ని ఎందుకిలా వక్రమార్గం పట్టిస్తుందో అర్థం కాదు. యువకుడు...బాగా చదువుకున్న వాడిలా కనిపిస్తున్నాడు. సంస్కారం ప్రత్యక్షంగా కనిపిస్తూనే ఉంది. అతనికి ఆరు నెలల్లో చావా? తన జీవితం మాత్రం ఎంత క్రూరంగా మలుపు తిరగలేదు!

"క్షమించండి. నే నిక్కడ కూర్చోవడం మీ కిబ్బందిగాదు గదా?" అన్నాడు శంకర్. శారద ఉలిక్కి పడింది.

"కాదు. . . కూర్చోండి."

"మీరు మొగమాట పడుతున్నట్లున్నారు. పై బెర్తు నాది. హుక్ తగిలించనా?"

"మీ కవసరమయితే అలాగే చెయ్యండి. నాకు ఇబ్బంది మాత్రం కాదు."

"నా కవసరం లేదు లెండి. ఈ రాత్రికి కాపలా డ్యూటీ నాది" అన్నాడు శంకర్. కొంచెం సేపు మౌనం.

"నాలా మీరూ నిరశనవ్రతమే ననుకుంటాను" అన్నాడు శంకర్.

"అవునండీ." నవ్వుతూ శారద జవాబు.

"పెద్దలెప్పుడూ అనుభవం మీద చెబుతుంటారు. పాటించకపోతే అది పిన్నల ఖర్మం. పూరీలు చేసి ఇస్తానంది అమ్మ. వద్దన్నాను. ప్రయాణానికి ఇంకా ఏమిటేమిటో తినుబండారాలు సర్ది ఒక బుట్టలో పెట్టింది. అమ్మది పక్షి ఛాదస్తం. క్రింద కొట్టేసి అన్నీవదిలేశాను. అన్నట్టు మరిచిపోయాను. ఇందాకా సూట్‌కేస్‌లో ఏదో పాకెట్ చూశాను" అంటూ సూట్‌కేస్ తెరిచి పొట్లం విప్పాడు. స్పర్శ ద్వారా పోల్చుకున్నాడు. ప్రాణం లేచి వచ్చింది.


"సున్నుండలు. . . మీ కభ్యంతరం లేకపోతే మీరు నాకు అతిథులు" అంటూ ఇద్దరి మధ్యగా విప్పిన పొట్లం పెట్టాడు. ఆకలనిపించకపోయినా మర్యాద కోసం తీసుకుంది శారద.

"మొగమాట పడకండి. మూడు నాలుగు రోజులకు సరిపడ్డ గ్రాసం ఉంది."

"అది మీ అమ్మగారి దూరదృష్టికి నిదర్శనం. అయినా, మీ ప్రయాణం ఎంతవరకు?"

"నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?"

"నిజమే చెప్పండి."




"నిజానికి నాకు గమ్యం అంటూ లేదు. ఐ. ఏ. ఎస్. కోచింగ్ కోసం కలకత్తా వెళుతున్నానని అమ్మతో అబద్ధం చెప్పాను. అలాగంటే ఆమెకు తృప్తి. నే నొక కలెక్టర్నవ్వాలని ఆమె కోరిక. పిచ్చి వ్యామోహం."

"ఎందు కీ విధంగా చేస్తున్నారు?"

"ఏం చెయ్యను? నా కాలికి ముల్లు గుచ్చుకుంటే ఆమె గుండెల్లో గుచ్చుకున్నట్లు బాధ పడుతుంది. అందుకే నా జబ్బు సంగతి ఆమెకు తెలియనివ్వకుండా ఇంతవరకూ జాగ్రత్త పడ్డాను. ఆమె ఎదురుగా ఉంటూ నేను బాధ పడి నిత్యం ఆమెను దుఃఖ పెట్టలేను. అందుకే ప్రవాసంలో కొంత కాలం గడపాలని ఇలా బయలుదేరాను."

"మీ రెన్ని చెప్పినా ఇలా తప్పించుకు తిరగడం బాగాలేదు. మీ అమ్మగారికి అన్యాయం చెయ్యడమే అవుతుంది."

"చూడండి, శారదగారూ."

"నా పేరు మీ కెలా తెలుసు?"

"ఆశ్చర్యపడిపోకండి. రిజర్వేషన్ చార్టులో చూశాను. అమ్మ ఈమధ్య నా పెళ్ళి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆల్మోస్ట్ పెళ్ళి కుదిర్చేసింది. ఆమెను సంతోష పెట్టడానికి నే నీ స్థితిలో పెళ్ళి చేసుకుని ఎవరి గొంతు కొయ్యను? అందుకే ఐ. ఏ. ఎస్. వంకతో ఇలా తప్పించుకు తిరుగుతున్నాను."

ఇద్దరూ కొంచెం సేపు మౌనంగా గడిపారు. మిగిలిన సున్నుండల్ని మళ్ళీ పొట్లం కట్టి భద్రంగా సూట్‌కేసులో పెట్టాడు. రాత్రి తొమ్మిది గంటల వార్తల్లో తుఫానులో చిక్కుకుపోయిన మెయిలు ఉదంతం మళ్ళీ ప్రస్తావించ బడింది. ఈస్టర్న్ నావల్ కమాండ్ వారి హెలికాప్టర్ల ద్వారా ఆహార సహాయం అందచెయ్యబడుతుందని హామీ ఇవ్వ బడింది.

"ఇహ నేను మీ సీట్లో కూర్చుంటే దురాక్రమణ చేసినవా ణ్ణవుతాను. పడుకోండి. గుడ్‌నైట్" అంటూ శంకర్ పై బెర్తు కొక్కెం తగిలించాడు.

శంకర్ రాత్రంతా జాగారం చేసి కాపలా కాశాడు. ఈ అనుభవంకూడా ఎంజాయబుల్‌గానే కనిపించింది. బయట గాలీ వానా ఒక ఎత్తు. కంపార్ట్‌మెంటులో ధ్వనులు రకరకాలు. కొందరు బ్రహ్మాండంగా గురక పెట్టారు. కొందరు నిద్రలో కలవరించారు. కొందరు నిద్రలో నడిచారు. డ్రింకు పార్టీలో మునిగిన కొందరు తేలలేక మూలిగారు. కొందరు చీకట్లో ప్రణయం కోసం తాపత్రయ పడ్డారు. పసిపిల్లలు గీపెట్టారు. మొత్తం మీద ఎవరికీ వాళ్ళు చీకూ చింతా లేకుండా రాత్రంతా గడిపారు. శంకర్ మాత్రం క్షణ క్షణం పెరిగిపోతున్న నీటిమట్టాన్ని గమనించాడు. పై ఫుట్ బోర్డుకి అడుగు దూరం వరకూ వరద నీరు వచ్చింది. ఇంకా పొంగి కంపార్ట్‌మెంటులోకి నీరు ప్రవేశిస్తే? క్రింది సీట్లు ఖాళీ చేయించాలి. ఇంకా పెరిగితే పై బెర్తులుకూడా ఖాళీ చేయించాలి. ఇంకా పెరిగిపోతే? కంపార్ట్‌మెంటు టాపు మీదకు అందర్నీ చేర్చాలి. ఇదీ శంకర్ ఆలోచన.

తెల్లవారక ముందే శారదకు మెలకువ వచ్చింది. పై బెర్తు కొసన శంకర్ 'కాసబియాంకా' లా కూర్చుని ఉండటం గమనించింది.

"మీరు రాత్రంతా నిద్ర పోలేదా?" అంది ఆశ్చర్యంగా.

"లేదు. నైట్ ఇన్ త్రీ టయర్ కంపార్ట్‌మెంటు అనుకున్నదానికన్నా థ్రిల్లింగా ఉంది."

"కొంచెం సేపు పడుకోండి."

* * *

శంకర్ నిద్ర లేచేసరికి పది గంట లయింది. గాలీ వానా కొంచెం సేపు సంధి కుదుర్చుకున్నవి. రాబోయే మరో గాలి వానకు సూచనగా వాతావరణం గంభీరంగా ఉంది. వరదనీరు ఉధృతంగా పరుగెడుతూంది. రైలు మార్గానికి గండి పడే ప్రమాదంకూడా కనిపిస్తూంది. కోళ్ళూ, కుక్కలూ, పశువులూ, గడ్డి వాములూ, పూరిళ్ళూ కొట్టుకుపోతున్నవి. అప్పుడప్పుడూ ఉబ్బిన మానవ కళేబరాలు కొట్టుకొచ్చి పాసెంజర్లను భయ భ్రాంతుల్ని చేస్తున్నవి. దూరంగా చెట్లున్న గుర్తుగా తలలు మాత్రం కనిపిస్తున్నవి. ప్రకృతి వైరి వరవళ్ళ మధ్యన రెండు రైలు వంతెనలూ, రైలు బండీ అజేయంగా నిలబడి ఉన్నవి. చుట్టూ నీరు. ఎక్కడ చూసినా ఎర్రటి చిక్కని నీరు.

ముఖం కడుక్కొచ్చాడు శంకర్.

"మీ ఆత్మారాముడు ఘోషించడం లేదూ?" అన్నాడు శంకర్ శారద నుద్దేశించి.

శారద నవ్వింది. మళ్ళీ సున్నుండల పొట్లం తీసి ఇద్దరి మధ్యనా పెట్టాడు.

"ఇదే కాఫీ అనుకోండి. ఇదే ఫలహారం అనుకోండి. ఇదే భోజనం అనుకోండి" అన్నాడు నవ్వుతూ.

"బస్. . . బస్. . . ఉప్పు అనుకుంటాను. కాని, సున్నుండలు అంతే సాటి మంచినీళ్ళు కావాలి. ఈ ఎర్రటి బురదనీళ్ళను చూస్తుంటేనే భయం వేస్తోంది."

"వాటర్. . . వాటర్. . . ఎవ్విరివేర్. . . నాట్ ఎ డ్రాప్. . . టు డ్రింక్. . . అలాగుంది గదండీ. ఫరవాలేదు, తీసుకోండి. ఆత్మారాముడు మహా చెడ్డవాడు." ఇద్దరూ చెరొకటీ తీసుకున్నారు.

"బామ్మగారూ, మీరూ?" అన్నాడు శంకర్.

"ఫరవాలేదు, బాబూ; నేను వారం రోజుల వరకూ ఉపోష్ణం ఉండగలను."

"ఆహా, మీలా అందరూ సాధన చేస్తే దేశంలో ఈ కరువు ఉండకపోను. అయినా, నిజం చెప్పండి. అంటూ సొంటూ అని పట్టనం లేదు గదా? వీటిని మా అమ్మ స్వయంగా చేసింది. సేంయా, నెయ్యం కలిపి."

"అయ్యో, నాయనా! నా కలాంటి ఛాదస్తాల్లేవు. ఇదిగో, నీ తృప్తి కోసం ఒకటి తీసుకుంటాను. సరేనా?"

ఎదురు సీట్లో దంపతులు మాత్రం వరదల్లో చిక్కుకు పోతామన్న సంగతి ముందే తెలిసినట్లు మంచి బందోబస్తుతో వచ్చారు. కనీసం బామ్మగారికైనా ఆఫర్ చెయ్యకపోవడం వాళ్ళ స్వార్థానికి నిదర్శనం.

తాజావార్త శారద చెప్పింది, వాతావరణం సరిగా లేనందువల్ల హెలికాప్టర్లతో ఆహారం సప్లయి చేసే విషయం వాయిదా పడిందని. మిగిలిన సున్నుండల్ని పొట్లం కట్టి భద్రంగా సూట్‌కేసులో పెట్టాడు శంకర్. శంకర్ కొంచెం సేపు డోర్ దగ్గర చతికిల బడ్డాడు. కాళ్ళను నీళ్ళలో పెట్టి చిన్న పిల్లల చేష్టలు చేశాడు. కొట్టుకొచ్చిన ఒక వెదురు బద్దను చేత పుచ్చుకున్నాడు.

"పాము. . . పాము. . ." గట్టిగా అరిచింది శారద. శంకర్ చెయ్యి పట్టుకుని లాగింది. వరదనీటిలో ఒక ఆరడుగుల పాము డోర్ వైపు తిన్నగా కొట్టుకొస్తోంది. శంకర్ తొణకలేదు.

"మిత్రమా! పాముకి పాలు పోసి పెంచేంత గొప్పవాణ్ణి కాను. మరో చోటు చూసుకో. . . గుడ్ లక్. . ." అంటూ కర్రతో దారి మళ్ళించాడు,

పాము ప్రాణం కోసం తపన స్పష్టంగా కనిపించింది. ప్రవాహంలో కొట్టుకుపోయింది.

"మీరు మరీ అంత రెక్లెస్‌గా ఉండకూడదు" అంది శారద, ఇంకా భయంతో వగురుస్తూ.

"మీరు పొరబడుతున్నారు. ప్రాణ భీతిలో ఉన్న పాము కరుస్తుందంటారా?"

"బాగుంది మీ ప్రశ్న. అది రీసెర్చి చెయ్యవలసిన విషయం. లేవండి. . . లేవండి. తలుపు తీసి ఉంటే ఈ సారి అడవిపందులే రావచ్చు. ఆ పాము కంపార్ట్‌మెంటులోకి రావలసింది. గొప్ప భంగ్రా డాన్స్ చూసి ఉండేవాళ్ళం."

ఇద్దరూ వెళ్ళి సీట్లలో కూర్చున్నారు. పాటన్ ఆత్మకథ మిగిలిపోయింది. పూర్తి చెయ్యాలని పుస్తకం కోసం లేచి నిలబడ్డాడు శంకర్. ఉన్నట్టుండి బాధతో మెలి తిరిగిపోయాడు. గుండెల్ని గట్టిగా పట్టుకుని కూలబడ్డాడు. క్షణంలోనే ముఖం నల్లగా మసిబొగ్గయింది. శారద కంగారుగా లేచింది.

"దయచేసి చిన్న సాయం చేస్తారా?" అన్నాడు శంకర్ బాధతో మూలుగుతూ.

శారద కళ్ళలో ఆందోళన, భయం స్పష్టంగా కనిపిస్తున్నవి. మాట పెగిలి రాలేదు.

"నా సూట్‌కేస్‌లో టాబ్లెట్స్ ఉంటాయి. రెండు తీసి ఇవ్వండి. ప్లీజ్!"

వెంటనే శారద మాత్రలు తీసి శంకర్ నోట్లో వేసింది. బామ్మగారికి అంతా అయోమయంగా ఉంది. శంకర్ పక్కన కూర్చుని గుండెలమీద మృదువుగా రుద్దింది. కొంచెం సేపటికి శంకర్ తేరుకున్నాడు.

"చూశారా, బామ్మగారూ? మీరే ఇంత కంగారు పడిపోయారే! మా అమ్మ నా స్థితిని చూస్తే గుండె పగిలి చచ్చిపోదూ? ఇదివరలో ఏ నెలకో రెండు నెల్లకో ఎటాక్ వస్తుండేది. ఇప్పుడు [illegible] తరుచుగా వస్తూంది."

"దయచేసి మీరు మాట్లాడకుండా పడుకోండి. మీకు పూర్తి విశ్రాంతి కావాలి" అంటూ తన బెర్తు ఖాళీ చేసి దుప్పటి పరిచింది శారద. శంకర్ మామూలు మనిషి కావడానికి సాయంత్రం అయిదు గంట లయింది. మనిషి నీరసంగా కనిపించినా మునుపటి ఉత్సాహం మళ్ళీ ముఖంలో కనిపించింది. శారదకు చెప్పరాని ఆనందం కలిగింది.

"రాత్రికి మళ్ళీ చౌకీదారు డ్యూటీ పెట్టుకోకండి" అంది శారద మందలిస్తున్నట్టుగా.

"చూడండి. ఇప్పుడు మళ్ళీ రాయిలా తయారయ్యాను" అన్నాడు శంకర్ నవ్వుతూ.

వరద ఇంకా తగ్గుముఖం పట్టలేదు. వర్షం మాత్రం తగ్గిపోయింది. ఈదర గాలి వీస్తూనే ఉంది. శంకర్ ఒకసారి కంపార్ట్‌మెంటు అంతా చుట్టబెట్టి అందర్నీ పలకరించి వచ్చాడు. అప్పుడే కొందరి ముఖాల్లో ఆకలిఛాయలు కనిపిస్తున్నవి. వాళ్ళ ఆత్మస్థైర్యం కుంగిపోకుండా పైకి లేవనెత్తడానికి ప్రయత్నించాడు. శంకర్ అందరికీ కొన్ని సూచన లిచ్చాడు. కిటికీ తలుపులు పొరపాటునకూడా తీసి ఉంచరాదనీ, మెలకువగా ఉంటూ అవసరమైతే రైలు టాపు మీదకు మకాం మార్చడానికి సిద్ధంగా ఉండాలనీ వగైరా వగైరా.

చీకటి పడింది.

"ఏడుకొండలవాడా! వెంకటరమణా! రక్షించు, తండ్రీ!" కొందరు గట్టిగా అరిచారు. కొందరు భజన మొదలుపెట్టారు. కొందరు డ్రింకు పార్టీ మొదలుపెట్టారు. మొత్తంమీదనే కంపార్ట్‌మెంట్ అంతా కోలాహలంగా తయారయింది.

"శారదగారూ! మీరు అపార్థం చేసుకోనంటే ఒక విషయం అడగాలని ఉంది."

"అడగండి. నాకూ కాలక్షేపం కావాలి. నిద్ర రావడం లేదు."

"మీరు ఇల్లు విడిచి పారిపోతున్నారు. అవునా?"

కొంచెం సేపు నిశ్శబ్దం. తరవాత దీర్ఘమయిన నిట్టూర్పు.

"అవును."

"ఆశ్చర్యపడకండి. నే నేమీ షెర్లాక్ హోమ్స్‌ని కాను. మీరు విజయవాడలో కంపార్ట్‌మెంటులో ప్రవేశించినప్పుడే గ్రహించాను, మీ రేదో పెద్ద ఆపదలో ఉన్నారని. మీ రెందాకా వెడుతున్నారో తెలుసుకోవచ్చా?"

శారద మాట్లాడలేదు.

"నిజానికి మీకూ నా లాగే గమ్యం లేదు. అవునా? కాదా?"

"అవును."

"చూడండి, శారదగారూ! కష్టాల్ని స్నేహితులతో చెప్పుకుంటే ఉపశమనం కలుగుతుందంటారు. నన్నొక స్నేహితుడుగా తీసుకోండి."

శారద వెక్కి వెక్కి ఏడ్చింది.

"నా విషయం మరొకరితో చెప్పుకోలేనిది. నేనే కాదు, ఏ స్త్రీ కూడా చెప్పుకోలేదు. అయినా, మీకు చెప్పాలనిపిస్తూంది.

"నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. ఆ కుటుంబాల్లో మామూలుగా ఉండే ఛాందసాలూ, రాగద్వేషాలూ, కొవొత్తి జీవితాలూ, అనుభూతులూ మా కుటుంబంలోనూ ఉన్నాయి. నిజం


మీరు ఏంచేస్తున్నా సరే



మాకు మీతో తప్పనిసరిగా పని ఉంటుంది.

మీరు ఓ మాత్రను తీసుకుంటున్నా, సూటు కుట్టిస్తున్నా, జోళ్ళు ధరిస్తున్నా, లిప్‌స్టిక్ వేసుకుంటున్నా, మాకు మీతో పని ఉండడం మాత్రం ఖాయం.

మేము తయారుచేసే రసాయన సామాగ్రి బట్టలు, మందులు, పెయింట్లు, సౌందర్య సాధనాలు, తోళ్ళు ఉత్పాదనలు మొదలైన ఏ ముఖ్యమైన వస్తువుల తయారీకైనా సరే మూల పదార్థాలుగా ప్రతి నిత్యం అవసరమౌతూనే ఉంటాయి.

అంటే హైకో కెమికల్స్ కారణంగానే మీరు వాడే అనేక నాణ్యమైన ఉత్పాదనలు మనదేశంలో తయారవుతున్నాయన్నమాట.

మేము సర్ పి.సి.రే బహుమతి గ్రహీతలం

HICO

హైకో ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
మొగల్ లేన్, మాహిమ్, బొంబాయి 400 016
ఫోన్: 457231, 456053

Vision-741-TEL




శంకర్ టాపుపైనే ఒక బోగి నుండి మరొక బోగి మీదకు దూకి అక్కడా అందుకున్నాడు. కొంచెంసేపటికి మరి కొందరు యువకులు వచ్చి శంకర్‌తో చేరారు.

దొరికిన పన్పుపుల్పు పంపిణీచెయ్యడం నిజమైన సమస్యగా తయారయింది. ఆడా, మగా అంతా తొక్కిసలాట మొదలయింది. దీనిని ఒక పద్ధతి ప్రకారం నిర్వర్తించాడు శంకర్. ముందుగా చంటి పిల్లలకు కేటాయించాడు. తరవాత ముసలివాళ్ళకు. ఆ తరవాత మిగతా వారందరికీ. చపాతీలు, పూరీలు, పాల పొడి పొట్లాలు, అరటిపళ్ళు, ఉల్లి పాయలు, ఉప్పు, మందులు వగైరా వగైరా మొత్తం మీద కంపార్ట్‌మెంటులో అందరికీ అందినవి. కొందరు ముందు జాగ్రత్తకోసం' దాచుకున్నారు కూడా. కంపార్ట్‌మెంటులో అందరికీ శంకర్ దేవుళ్ళా కనిపించాడు. కొందరు "నూరేళ్ళు బ్రతుకు, నాయనా" అని దీవించారు.

"చూశారా, శారదగారూ! నన్ను దీవించి వాళ్ళ దీవెనలు వృథా చేసుకుంటున్నారు" అన్నాడు శంకర్.

"వృథా అని ఎందు కనుకోవాలి? ఇందరి దీవెనలు ఊరికే పోతే ఇహ దేవుడి మీద విశ్వాసం నశించి పోతుంది" అంది శారద.

చీకటి పడింది. క్రితం రెండు రాత్రుళ్ళలా భయాందోళనలు లేవు. వరద నీసి సందువల్లా, కడుపుల్లో దండి ఏర్పడ్డం వల్లా అందరూ కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

"నా కథ విన్నారు. మీ అభిప్రాయం చెప్పారు కాదు" అంది శారద. శంకర్ కొంచెంసేపు తటపటాయించాడు.

"అడిగారు గనక చెబుతాను. కేవలం నా అభిప్రాయమే సుమా! మీరు సీరియస్‌గా తీసుకోకూడదు!"

"చెప్పండి. ఫరవాలేదు." ఆత్రంగా అడిగింది శారద.

"మీకు నచ్చిన వాణ్ణి, మనసున్న వాణ్ణి పెళ్ళిచేసుకుని హాయిగా ఉండండి" అన్నాడు నవ్వుతూ. శారద నవ్వలేదు. మౌనంగా ఊరుకుంది.

రాత్రంతా శారదకు నిద్ర పట్టలేదు. శంకర్ బాగా అలిసిపోయి ఉండటం వల్ల పసివాడిలా నిద్రపోయాడు.

* * *

ఉదయం శంకర్ నిద్రలేచేసరికి శారద నవ్వుతూ పలకరించింది. సంతోషంతో ముఖం కళకళలాడిపోతూంది.

"ఏమిటి విశేషం? బండి కదిలే ఏర్పాటేమయినా జరిగిందా?" అన్నాడు చుట్టూ వాతావరణాన్ని పరిశీలిస్తూ.

"మీ జేబునుండి ఒక కాగితం పడి పోతే మళ్ళీ పెట్టాను. చూసుకోండి" అంది శారద. శంకర్ కాగితాన్ని విప్పి చూశాడు.

"మీరు నాకు నచ్చారు. నచ్చినవాణ్ణే చూసి పెళ్ళిచేసుకోమని మీరేగదా చెప్పారు — శారద."

శంకర్ ముఖం నల్లబడిపోయింది.

"శారదగారూ! ఇది అసంభవం."

"వివరంగా చెప్పండి. లేకపోతే నేనిక్కడే గుండె పగిలి చావను."

"నేను చావుకి బుక్ అయిపోయాను, శారదగారూ? రిజిర్వేషన్ కూడా జరిగి పోయింది. నా ప్రయాణాన్ని ఎవ్వరూ ఆపలేరు."

"అదే పొరపాటు. మన ప్రయాణం అనుకోకుండా నాలుగు రోజులు ఆగి పోలేదూ? అయినా అదొక్కటే మీ కష్టంతర మయితే ఆ విషయాన్ని నా అదృష్టానికే వదిలివేయండి. ఉదయం మొట్టమొదటిసారిగా ఆ బ్రీఫ్ కేస్ తెరిచాను. అందులో నా కట్నం డబ్బు పదివేలూ గాక మరో ఏభై వేలకు చెక్కు ఉంది. అది నాకు జరిగిన డేమేజికి కట్టబడిన విలువ. ఈ డబ్బుతో మీ జబ్బు నయం చేసుకోగలనని నా నమ్మకం. నా జన్మకు ఈమాత్రం సార్థకత లేని రోజున నేను బ్రతకడంలో అర్థంలేదు."

ఓసెలింజను విజయ గర్వంతో కూసింది. అందరి ముఖాలూ సంతోషంతో వెలిగిపోయాయి. ★